RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 242 గురువారం, జనవరి 15 2026, పేజీలు - 8 వెల : 3/-




## మదురై కాదు చెన్నైకి మోదీ



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే తరపున ప్రచార సభలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 23న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఖరారైందని బీజేపీ(దీజ్రీ) రాష్ట్ర నాయకులు తెలిపారు. అదే సమయంలో ముందుగా అనుకున్నట్లు సభను మదురైకి బదులుగా రాజధాని నగరం చెన్నైలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్డీయేలో చేరిన అన్నాడీఎంకే ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉంది.కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో ఎన్డీయేని బలపరచటంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మదురై నగరంలో ప్రధాని ప్రచార సభ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్ణయించారు. గత వారం బీజేపీ నేత నయినార్ నాగేంద్రన్ మదురై ప్రచార సభకు అనువైన ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి ప్రధాని మోదీ సభను రాజధాని నగరం చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర నాయకులు తీసుకున్న ఈ నిర్ణయానికి బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో నయినార్ నాగేంద్రన్ నగరంలో మోదీసభకు అనువైన రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మహాబలిపురం సమీపం తిరువిడందై వద్ద సైనిక యుద్ధ సామగ్రి ప్రదర్శన జరిపిన ప్రాంతం మోదీ సభకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ స్థలంతోపాటు పూందమల్లి వద్దనున్న 'వేల్స్ ఫిల్మ్‌సిటీ' ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు.

## మహబూబ్‌నగర్‌లో మంత్రుల పర్యటన



**మహబూబ్‌నగర్, జనవరి 14:** జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాకిటి శ్రీహరి(పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు.కేసీఆర్‌పై విమర్శలు.కోమటిరెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్అబశ్రీశ్రీఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.కాంగ్రెస్‌కు మద్దతివ్వండి..20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్

### మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం



**హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.సీపీ సజ్జనార్ ట్వీట్ ఇదే..'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లు–ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే.భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది.. అవమానంతో కాదు' అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## పొంగల్ణ అంతర్జాతీయ పండుగగా మారింది



**న్యూ ఢిల్లీ :** ఇప్పుడు 'పొంగల్ణ అంతర్జాతీయ పండుగగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళులతో పాటు యావత్ ప్రపంచంలో తమిళ సంస్కృతిని ప్రేమించే వారు ఆనందోత్సాహాలతో 'పొంగల్' వేడుకను జరుపుకొంటారని ఆయన పేర్కొ న్నారు. తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో తాను కూడా ఒకడినని మోదీ తెలిపారు. అందరితో కలిసి పొంగల్ వేడుకలలో భాగం కావడాన్ని తాను ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ పండుగ మన జీవితానికి ఆనందకర అనుభ వాన్ని ప్రసాదిస్తుం దన్నారు. అన్నదాతల శ్రమకు, పుడమి తల్లికి, సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుకునే అపురూప సందర్భం పొంగల్ అని ప్రధాని పేర్కొన్నారు. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పొంగల్ వేడు కల్లో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## 18న ఏదులాపురంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

### - మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల ప్రారంభానికి హాజరు



**ఖమ్మం:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారుఅనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగం గా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు మంగళవారం పరిశీలించారు.

## ములుగు జిల్లాను తొలగిస్తున్నారా స్పందించిన సీతక్క



**ములుగు జిల్లా :** తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ చర్చలు మొదలైన నేపథ్యంలో, కొన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు యూట్యూబ్ ఛానళ్లలో ములుగు జిల్లా రద్దు అవుతుందనే వదంతులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారం జిల్లా ప్రజల్లో ఆందోళనకు దారి తీసింది. ఒకటి రెండు రోజుల్లో జనగామ జిల్లా గురించిన ఇలాంటి వార్తలు తెరపైకి రావడంతో మొత్తం రాష్ట్రంలో అనుమానాలు పెరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందిస్తూ, ములుగు జిల్లాను తొలగిస్తారన్న ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై, ముఖ్యంగా కాంగ్రెస్‌పై అపనిందలు వేసేందుకు కొందరు కావాలనే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. ములుగు జిల్లా ప్రజలు ఎలాంటి భయం లేదా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీతక్క భరోసా ఇచ్చారు ఆమె ఇంకా గుర్తుచేస్తూ, గత బీఆర్ఎస్ పాలనలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదనే అభిప్రాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేశారని చెప్పారు. అందుకే ఇప్పుడు మరొకసారి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరుగుతోందని తెలిపారు. ఎంతో మంది పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన ములుగు జిల్లా అభివృద్ధి కొనసాగుతుందని ఆమె నమ్మకంగా చెప్పారు.

## జర్నలిస్టుల అరెస్టులపై దుమారం

**హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్‌ను కించపరిచేలా ఆరోపణలు చేశారని, కథనాలు ప్రచారం చేశారని కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానెళ్లపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ( సీసీఎస్) కేసు నమోదైంది. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులో చేస్తున్నారని కేసు నమోదైంది. ఈ కేసులపై విచారణ చేపట్టడానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఈ కేసుల్లో దర్యాప్తు ముమ్మరం చేసిన సిట్ అధికారులు.. మంగళవారం (జనవరి 13) అర్ధరాత్రి పలువురు జర్నలిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో దుమారం చెలరేగింది. ప్రభుత్వం తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కూడా మండిపడింది.అరెస్టులు వెంటనే ఆపండి..జర్నలిస్టుల అరెస్ట్‌ను వెంటనే ఆపాలన్న జగ్గారెడ్డి.. సీపీ సజ్జనార్, డీజీపీ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం (జనవరి 14) మీడియాతో మాట్లాడిన ఆయన.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ మీడియాలో వచ్చిన అసత్య కథనాలను ఇప్పటికే ఖండించినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తూ నాయకులు.. అధికారులపై మీడియాలో ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేయడం మంచి సంప్రదాయం కాదని చెప్పారు. అయితే మీడియా అనుసరించే కొన్ని చర్యలు.. నాయకులు, అధికారులు సహా ఎవరికైనా ఇబ్బందేనని చెప్పారు. ఇలాంటి వాటిని అందరూ ఖండించాల్సిందేనని అన్నారు. అయితే ఈ కథనాలకు సంబంధించి జర్నలిస్ట్అబశ్రీశ్రీలను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం మంచిది కాదని జగ్గారెడ్డి చెప్పారు.అలా చేస్తే బాగుండేది..అరెస్టులు చేయకుండా.. జర్నలిస్ట్‌లకు నోటీసులు ఇచ్చి వారి వివరణ తీసుకుంటే బాగుండేదని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇలా జర్నలిస్ట్‌లను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం వల్ల.. వారు భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. వారి అరెస్ట్ వల్ల రాష్ట్రంలో ఒక యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని చెప్పారు. ఇలా జరగడం కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. జర్నలిస్ట్‌ల అరెస్ట్‌లను వెంటనే ఆపాలన్న ఆయన.. ఈ విషయాన్ని సిట్ బృందం, డీజీపీ పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు



**హైదరాబాద్, జనవరి 14:** మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్?పై కేసు నమోదు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత తలసాని వ్యాఖ్యలు చేశారని.. కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. ఇదీ వివాదం.జీహెచ్ఎంసీ పునర్విభజనకు సంబంధించి తెలరాణ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మహానగర పరిధిని ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించింది. అంతేకాకుండా డివిజన్ల సంఖ్యను పెంచాలని నిర్ణయం తీసుకుంది. కాగా, ఇటీవల సికింద్రాబాద్?లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్.. డివిజన్ల పునర్విభజనపై మాట్లాడారు. అయితే ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు అధికార పక్షం ఆరోపణలు చేస్తోంది. డివిజన్ల పునర్విభజన పేరుతో సికింద్రాబాద్‌ను ముక్కలు చేయాలని చూస్తే.. నిన్ను ముక్కలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తలసాని అన్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.కాగా, ఆ కార్యక్రమంలో తలసాని శ్రీనివాస యాదవ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బేషరతుగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అంతేకాకుండా ఆయన రేవంత్ రెడ్డి పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తలసానిపై పలువురు కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.'ఏదో కోపంలో అన్నాను..'కాగా, తన మాటల వల్ల చెలరేగిన కాంట్రవర్సీపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆవేశంలో అలా మాట్లాడానని.. ఇలాంటి సమయాల్లో కొన్ని మాటలు దొర్లుతాయని అన్నారు. అంతేగానీ తనకు అందులో ఎలాంటి తప్పుడు ఉద్దేశం లేదని వివరణ ఇచ్చారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులను తాను గౌరవిస్తానని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. అయితే సికింద్రాబాద్ ప్రాంతం తమ ఎమోషన్ అని చెప్పిన తలసాని.. ఈ ప్రాంతాలన్నీ మల్కాజ్‌గిరిలో కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఏల్. ఓ. సి.అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /15.**నియోజకవర్గంలోని వెస్ట్ మారేడ్ పల్లి సంజీవయ్య నగర్ ప్రాంతానికి చెందిన దొండి రామ్ దౌలాగర్ గారి కుమారుడు రమేష్ దౌలాగర్ గారు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరారు. వారి వైద్య ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించడంతో ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఏల్ ఓ సి కోసం దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఏల్. ఓ. సి ని బుధవారం పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అత్యవసర సమయంలో వారి వైద్యం కోసం స్పందించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలపడంతో, వైద్య సహాయం కోసం తనను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని, ప్రభుత్వం నుంచి సకాలంలో వైద్య సేవలు అందేలా చూస్తానని చెప్పి, రమేష్ త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనసారా ఆకాంక్షించారు. ఏల్. ఓ. సి ని కుటుంబ సభ్యులకు అందజేఅబశ్రీశ్రీసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్ ఉన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులను ఆవిష్కరణ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణాడైలీ న్యూస్ కంటోన్మెంట్/15.** సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గం లోని వార్డు 2 కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చిత్ర పటాలతో పతంగులను తయారు చేయించారు . బుధవారం భోగి పండుగ సందర్భంగా తుకారాం గేట్ లోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆ పతంగులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీమ్, రఫిక్, బాలరాజు, తౌఫిక్ , యూసఫ్ భాను, శ్రీహరి, గఫార్ తదితరులు పాల్గొన్నారు

## షర్ఫుద్దీన్ బాబా దర్గా సమీపంలో సొంత నిధులతో బోరు వేయించిన 7వ వార్డు మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని షర్ఫుద్దీన్ బాబా సమీపంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్ తన సొంత నిధులతో బోరు బుధవారం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఈ కాలనీలో నీటి ఎద్దడి సమస్య తలెత్తిందని, దీంతో స్థానికులు ఇబ్బంది పడుతుండగా తన సొంత నిధులు వెచ్చించి నూతన బోరు పనులు ప్రారంభించామని తెలిపారు. తక్షణమే నీటి సమస్యపై అశోక్ స్పందించడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు పరిధిలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రజలు సమస్యలకు సంబంధించి తన దృష్టికి తెస్తే శాశ్వతంగా పరిష్కారం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ బి. వెంకట్రాంరెడ్డి, నాయకులు ఇస్మాయిల్, రహీం, హమీద్, అహమ్మద్, బాలు, జైనులవుద్దిన్, మోయిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డీజిల్ షెడ్‌లో కార్మికుల భారీ ఆందోళన

**- అధికారుల ఒత్తిడితో సూపర్వైజర్ ఆత్మహత్య -- బాధ్యుల సస్పెన్షన్‌కు డిమాండ్**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మౌలాలి డీజిల్ షెడ్‌లో బుధవారం సుమారు 300 మంది కార్మికులు భారీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. 2013లో రైల్వే శాఖలో ఉద్యోగంలో చేరిన సూపర్వైజర్ ఎస్ఎస్ఈ వెంకట్ రాజేష్ కుమార్ (39) (భార్య, ముగ్గురు పిల్లలు), బాగ్ అంబర్ పేట్ లో నివాసం ఉంటూన్నారు., పని చేస్తున్న చోట అధికారుల నుంచి కొనసాగుతున్న మానసిక ఒత్తిడిని భరించలేక మంగళవారం మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో విద్యానగర్–-కాచిగూడ రైల్వే లైన్ వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటనకు నిరసనగా ఈ ఆందోళన నిర్వహించారు. కార్మికుల కథనం ప్రకారం, విధి నిర్వహణలో భాగంగా రాజేష్‌పై అనవసర పని భారం, తరచూ ఒత్తిడి, మాటలతో వేధింపులు కొనసాగాయని వారు ఆరోపించారు. ఈ కారణంగా తీవ్ర మానసిక క్షోభకు గురైన రాజేష్ చివరికి ఈ ఘోర నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు. ఈ ఘటన రైల్వే శాఖలో తీవ్ర కలకలం సృష్టించిందని, ఉద్యోగుల భద్రతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని కార్మికులు పేర్కొన్నారు. ఈ ఘటనకు డీజిల్ మెకానికల్ ఇంజనీర్ (డీఎంఈ) సునీల్ కుమార్, అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ (ఏడీఎం) వి.ఆర్. రాజు ప్రత్యక్షంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని కార్మికులు ఆరోపించారు. వారి ఒత్తిడే రాజేష్ మరణానికి కారణమని పేర్కొంటూ, అన్ని ట్రేడ్ యూనియన్లకు అతీతంగా మౌలాలి డీజిల్ షెడ్‌కు చెందిన కార్మికులు ఏకమై నిరసన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని, నిజాలు వెలుగులోకి తీసుకురావాలని కార్మికులు కోరారు.
మృతుడు రాజేష్‌కు భార్యతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు ఉండటంతో కుటుంబ భవిష్యత్ అంధకారమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణమే తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే శాఖలో పనిచేస్తున్న కార్మికులపై కొనసాగుతున్న మానసిక ఒత్తిడి, అధిక పని భారం తగ్గించాలని, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కార్మికులు ప్రభుత్వాన్ని, రైల్వే ఉన్నతాధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన మార్గదర్శకాలు రూపొందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ సంస్థ ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేసినా మందుముల పరమేశ్వర్ రెడ్డి

**- పాల్గొన్నా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి..**






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా కాప్రాలోని సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ(ఎస్ ఆర్ సి)సంస్థ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ సి సంస్థ ఉద్యోగులకు సంక్రాంతి పండుగ సందర్భంగా వినోదం, మానసిక ఉల్లాసానికి క్రికెట్, ఫుట్ బాల్, వాలిబాల్ మరియు రంగోళీ (ముగ్గుల పోటీ) వంటి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు– యువ కాంగ్రెస్ నాయకులు–ఎస్ ఆర్ సి సంస్థ యజమాని తన్నీరు శ్రీహరి చిన్నవయసులో పారిశ్రామికవేత్తగా ఎదిగి ఉపాధి కల్పిస్తూ, రాజకీయ నాయకునిగా సామాజిక సేవలలో చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. వారి సేవలు కొనసాగించాలని, ఎస్ ఆర్ సి సంస్థ ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ అర్ సి సంస్థ యజమాని తన్నీరు శ్రీహరి మేనేజర్ రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ శ్రీ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి, టిల్లు యాదవ్,మల్లికార్జున్,కె ఎల్ రావ్, పడమటి మల్లారెడ్డి, పొట్టు బాబురావ్, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఉప్పల వినోద్, రాకేష్ యాదవ్,జగదీష్,తోటకూర శ్రీకాంత్, మూర్తుజా, నాగరాజు యాదవ్, సతీష్ యాదవ్, సాయి యాదవ్, పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ తెలుగు సాంప్రదాయ, సంస్కృతులను భావి తరాలకు అందించాలి.కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సంక్రాంతి సంబరాల్లో భాగంగా హరిదాసులకు ఇంటికి రావడం, మనం వారిని ఆహ్వానించడం మన అనవాయితీ. ఇంటి ముందు ముగ్గులు,గొబ్బెమ్మలు పెట్టడం ఈ విధానం మన తెలుగు సాంప్రదాయ సంస్కృతులలో భాగం. ఇలాంటివి భావి తరాలకు అందించాలి. ఇలా మన తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవించి, పండగ సంబరంన్నీ జరుపుకొంటేనే నేటి యువతకు అర్థవంతమైన అద్భుతమైన పండగ అని అర్థం అవుతుంది అని బొంతు శ్రీదేవి అన్నారు.?సంక్రాంతి పండుగ వేళ ఇంటి ముంగిటకి వచ్చే హరిదాసులను 'సాక్షాత్తు ఆ విష్ణుమూర్తి' రూపంగా భావిస్తారు. వారికి భిక్ష అందించాడం ద్వారా మన పురాతన సంప్రదాయం అని ఆమె చాటిచెప్పారు.కేవలం రాజకీయ నాయకురాలిగానే కాకుండా, ఆదర్శ మహిళా గా,సామాన్య ప్రజల ఆచార వ్యవహారాల్లో మమేకమై అందరిలో ఈ రోజు కార్పోరేటర్ కాంగ్రెస్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి ఉత్సాహాన్ని నింపారు.





# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన "పతంగుల బండి"పతంగుల పంపిణీ చేసినా నెమలి అనిల్ కుమార్.

**చైనా మంజా ప్రమాదకరం, సహజ దారం శ్రేష్టం..నెమలి అనిల్ కుమార్.**



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణి కార్యక్రమం ఘణంగా నిర్వహించారు,పతంగుల పంపిణి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "పతంగుల బండి" మల్లాపూర్ డివిజన్ లో బస్తీబస్తీ చెక్కర్లు కొట్టింది, చిన్నారులు బండి చుట్టూ కేరింతలు వేస్తూ పతంగులను తీసుకున్నారు. అలాగే యువతీ యువకులు,పెద్దలు సైతం పతంగులు తీస్కొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ డివిజన్ ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి చైనా మాంజా ను అరికట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. చైనా మంజా వాడటం ప్రమాద కరం, సహజ దారం శ్రేష్టకరం, సహజ దారం తో పతంగులు ఎగరేసి పండగను సంతోషంగా జరుపుకోవాలని మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిజి.సుదర్శన్,బెల్లం గట్టయ్య ,తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,దంతూరి రాజు గౌడ్ ,ముజీబ్ గారు,వుండం శ్రీనివాస్ ,జానీ ,కోయలకొండ రాజేష్ ,మనోహర్,జానీ భాయ్,పర్వతాలు ,కంపెల్లి పెల్లి శివ ,నిక్కీ గౌడ్,లక్ష్మి పతి ,మెహన్ ,నాగరాజ్ ,మహేష్ ,నరేష్ యాదవ్,శేఖర్ ,వరుణ్ రెడ్డి ,దాసరి సాయి, డి .జె. దినేష్, మహిళా నాయకురాళ్లు సోనీ గౌడ్ ,ఇష్రత్ బానో ,ఇంతియాజ్ మరియు మల్లాపూర్ యువ నాయకులు బాతరాజు రాహుల్,నెమలి సందీప్,వంగవీటి రింకు,శివ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రాజబోలారం తండాలో టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ అంకిత రవి నాయక్






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** ఎల్లంపేట మున్సిపాలిటీలోని రాజబోలరం తండాలో బుధవారం మాలోత్ అంకిత రవి నాయక్ మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది మాలోత్ రవి నాయక్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ యువతకు క్రీడలు పెట్టడం వలన మానసిక ఉల్లాసం మరియు చెడు అలవాటులకు పోకుండా ఉంటారని తెలిపారు మాలో రవి చేతుల మీదుగా బహుమతి ఇవ్వడం జరిగింది వాలీబాల్ టోర్నమెంట్ లో ఐదుగురు టీములుగా నిర్వహించడం జరిగింది అందులో గెలిచినవారు ఫస్ట్ ప్రైజ్ పవన్ టీం కు విజేతకు ట్రాఫి కప్ తో 5000 బహుమతి ఇవ్వడం జరిగింది రెండు విజేతకు ప్రైస్ అజయ్ టీం కు ట్రాఫి కప్ తో 2000 రూపాయలు బహుమతి మాలోత్ రవి నాయక్ చేతుల మీదుగా బహుమతి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సహకరించిన మలోత్ సాయికుమార్ కరంటూట్ రాజ్ కుమార్ మరియు గ్రామ పెద్దమనుషులు సహకరించారు రవి నాయక్ మాట్లాడుతూ యువతకు సహకరించుకుంటా ఆటల పోటీ నిర్వహిస్తే వాళ్లు మానసిక ఒత్తిడి లేకుండా యాక్టీవ్ కూడా మరి చదువులు కూడా ఆటలు కూడా మంచి విజయాలు సాధించాలని చెప్పడం జరిగిం

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/



మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని భవాని నగర్ సులబ్ కాంప్లెక్స్ పక్కన ఉన్న కైట్ షాప్‌లో చైనా మాంజా (నిషేధిత గ్లాస్ కోటెడ్ / సింథటిక్ మాంజా) విక్రయిస్తున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు, 12 జనవరి 2026 సాయంత్రం 6 గంటల సమయంలో కుషాయిగూడ పోలీసులు తనిఖీ చేపట్టారు. తనిఖీలో ఒక వ్యక్తి చైనా మాంజా విక్రయిస్తూ పట్టుబడ్డాడు. విచారణలో అతడు తన పేరు ఎం. వెంకట సాయి, తండ్రి పేరు వెంకటేష్, వయసు 32 సంవత్సరాలు, వృత్తి బిజినెస్, గాంధీ నగర్ కాప్రా నివాసి అని తెలిపాడు.

ఇతని వద్ద నుంచి చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఇతను చైనా మాంజా అమ్మడం నేరం అని తెలిసి కూడా విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో కుషాయిగూడ పోలీసులు సంబంధిత కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ముఖ్య సమాచారం ఌ హెచ్చరికలు:

తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి చైనా మాంజా (గ్లాస్/మెటల్ కోటెడ్ సింథటిక్ మాంజా) తయారీ, నిల్వ, అమ్మకం, ఉపయోగం పూర్తిగా నిషేధించింది. ఇది మనుషులు, పక్షులు, జంతువుల ప్రాణాలు మరియు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగిస్తుంది. రోడ్లపై వేలాడుతున్న మాంజాతో బైక్ రైడర్లు, సైకిల్ పై వెళ్తున్న చిన్నపిల్లలు గొంతు కోసుకుని తీవ్ర గాయాలు అయిన ఘటనలు ఎన్నో జరిగాయి. శిక్షలు: వాతావరణ పరిరక్షణా ాాష్, 1986 కింద నేరస్థులకు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 1 లక్ష వరకు జరిమానా లేదా రెండూ కలిపి రావచ్చు.

పోలీసుల సూచనలు మరియు సలహాలు: సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగాలు ఎగరవేయాలంటే మాత్రమే సాఫ్ట్ కాటన్ థ్రెడ్ (మంజా) ఉపయోగించండి.

చైనా మాంజా లేదా గ్లాస్ కోటెడ్ మాంజా అమ్మకం, కొనుగోలు, ఉపయోగం చేయవద్దు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయండి లేదా పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వండి. సురక్షితంగా సంక్రాంతి జరుపుకోండి -- పక్షులు, ప్రజల ప్రాణాలు కాపాడుకుందాం. అని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ అధికారులు సూచించారు.

# జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ 10వ . వార్డ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)

పోలింగ్ కేంద్రాల్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పదో వార్డు పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని . పోలింగ్ స్టేషన్ డిస్టెన్స్ తాగునీటి సౌకర్యం, ర్యాంపులు ఎండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడింది మొదలుకొని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**మెదక్ జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని,నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు**

)వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు .

బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ చేసి అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సిహెచ్సి హాస్పటల్ ను పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్యం అందాలని, వైద్యుల సమయపాలన పాటించాలని, మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. నూతనంగా నిర్మించిన పిహెచ్ఎస్సి త్వరగా పూర్తి చేసి ప్రజల సేవలకు అందుబాటులో తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మల్కాజ్ గిరి జిల్లా,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్** ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని,అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలతో,సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ..మకర సంక్రాంతి పర్వదిన శుభసందర్భంగా సుఖ--సంతోషాలు ఆరోగ్యం ఐశ్వర్యం ఎల్లప్పుడూ మీ ఇంట నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ సంక్రాంతి పండుగ కొత్త ఆశలు,కొత్త ఉత్సాహం,కొత్త విజయాలు మీ జీవితాల్లోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మీకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మీ జీవితాలు సుఖసంతోషాలతో నిండాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా,మేడ్చల్ సర్కిల్,ఉమ్మడి మేడ్చల్ డివిజన్ ప్రజా ప్రతినిధులకు అధికారులకు అనధికారులకు పురప్రముఖులకు నాయకులకు,కార్యకర్తలకు,ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,ప్రజలందరికీ,మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

# రంగవల్లి లో భాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ మహిళా కానిస్టేబుళ్లకు చీరాల పంపిణీ

**-- ముఖ్య అతిథిగా డి సి పీ వెంకటరమణ.**







కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/

మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో (రంగవల్లి)లో ముగ్గులు వేసినా కుషాయిగూడ మహిళ పోలీస్ కానిస్టేబుల్ విజేతల కు సంక్రాంతి పండుగ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి చేత చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ , ఉప్పల్ జోన్ అడిషనల్ డీసీపీ ఎన్ .వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి,వెంకన్న, శ్రీనివాస్, లయన్ సభ్యులు మహంకాళి నరసింహ చారి, నారా మోహన్ రావు సిబ్బంది రంగన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం : సర్పంచ్ హిమబిందు శ్రీశైలం

**- కిష్టాపూర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్..**
**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన: సర్పంచ్ హిమబిందు శ్రీశైలం**






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో భోగి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామంలోని మహిళలు చిన్నారులతో కలిసి ముగ్గుల పోటీలను గ్రామ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించరు. ముగ్గుల పోటీలలో గ్రామానికి చెందిన యువతులు, గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంతో ముగ్గుల పోటీలలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి రోజంతా సరదాగా గడిపారు, గెలుపొందిన విజేతలకు సర్పంచ్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు మహిళలు చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనయిపల్లి గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**- సర్పంచ్ మన్నే కళ్యాణ్ ముదిరాజ్.**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ముందుగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కి మరియు మనోహరాబాద్ మండల శీ కొనయిపల్లి, (పిటి) గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, ప్రతి ఒక్కరి జీవితలలో నూతన వెలుగులు నింపి, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# నర్సంపల్లి, తండా గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**-సర్పంచ్ ధరవత్ భాస్కర్...**



ముందుగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, కి మరియు నర్సంపల్లి, తండా గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, టీ ఆర్ ఎస్ నాయకులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, ప్రతి ఒక్కరి జీవితలలో నూతన వెలుగులు నింపి, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్యతా దినం సభను జయప్రదం చేయండి.

**- సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు ఎ. మల్లేశం, కె. మల్లేశం**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యత దినం సభను నిర్వహిస్తున్నామని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం తెలిపారు. ఈరోజు మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విబి జీ రామ్ జీ చట్టం, జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై ఈ రోజు మెదక్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ, ఒసేయ్ కాల్ మీ సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 19న జిల్లా కేంద్రంలో కార్మిక కర్షిక ఐక్యత దినం సభను నిర్వహిస్తున్నామన్నారు. పెట్టుబడి దారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను వేగంగా అమలు చేస్తుందన్నారు. 2019లో తీసుకువచ్చిన లేబర్ కొడ్స్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుందని తెలిపారు. శ్రమ శక్తి నీతి 2025 పేరుతో కార్మికుల ప్రయోజనాలను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతుందని విమర్శించారు. 2025 పార్లమెంట్ సమావేశాల్లో విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రయివేట్ సంస్థలకు అవకాశాలు కల్పిస్తు చట్టం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం నిర్ణయం చేసిందని అన్నారు. న్యూక్లియర్ లాయబులిటి బిల్లు ద్వారా తీసుకువచ్చి ప్రజలపై భారలు వేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు జీవనోపాది కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు మొదలు పెట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన విబిజి రామ్ జి బిల్లు ఉపాధి కూలీల హక్కులను హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి గ్యారంటీ లేకుండా చేస్తుందని ఆరోపించారు. పథకంలో ఉన్న మహాత్మా గాంధీ పేరును మార్చి వికసిత్ భారత్ రోజ్ పేరుతో బిల్లు తేవడం ఎవ్వరి ప్రయోజనాలకోసమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం మోపి పథకం అమలును రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టివేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల దయా దక్షిణ్యాలపై ఆధారపడి ఉపాధి కూలీలు పని కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. గత 12 ఏండ్లుగా ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ఉపాధి హామీ చట్టభద్ధమైన హక్కుగా ఉందని, కొత్త చట్టం వలన పరిపాలన నిర్వహణ ఆధారిత విధానంగా మారుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు సగటున కల్పిస్తున్న పని దినాలు 51.6 రోజుల కంటే ఎక్కువ లేవనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలు 11 శాతనికి మించి లేవన్నారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు కాదని కేంద్ర ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన ప్రాంతాలకే పరిమితం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన గ్రామీణ ప్రాంతంలోని వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, ఆదివాసులు, పేదప్రజలు నష్టపోతారని అన్నారు. కేంద్రం తెచ్చిన నూతన చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.నరేగా లో ఉన్నఉపాధి హామీ హక్కు ఆధారిత స్వభావాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సంస్థల్లో మతోన్మాద భావజాలన్నీ జోప్పిస్తుందని అన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుంటుందని అన్నారు.మతం ఆదారిత పరిపాలన చేయడం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధామని తెలిపారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలపై దాడి చేస్తుందని అన్నారు. లౌకిక దేశాన్ని హిందుత్వ ఆధారిత దేశంగా మార్చి పరిపాలన చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పెట్టుబడి దారులకుకరు చౌకగా అమ్మివేస్తుందని అన్నారు. ప్రజల సంపదను ఆధాని, అంబాని లకు కట్టాబెడుతుందని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాల కంటే పెట్టుబడి దారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వసంస్థల్లో అమలుఅవుతున్న రిజర్వేషన్స్ రద్దు చేయడానికి కుట్రలుచేస్తుందని అన్నారు.కేంద్రశీ ప్రభుత్వసంస్థల్లో అమలు అవుతున్న సౌకర్యాలు తొలగించాడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండన్నారు. గత 11 సం.రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే 11సం.రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడాపెట్టుబడి దారులకు కట్టబెడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 19 న జిల్లా కేంద్రంలో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వీటికి వ్యతిరేకంగా సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఆందోళనల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వాములు కావాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, బస్వరాజు,సహాయ కార్యదర్శి గౌరి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఎంపైర్ బ్లూ వుడ్ వెంచర్ సమస్యలు తీర్చండి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు, మున్సిపల్ మాజీ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ కువినతి పత్రం అందించిన కాలనీవాసులు....**






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
శంకర్ పల్లి ఎంపైర్ బ్లూ వుడ్ వెంచర్ కాలనీవాసులు తమ కాలనీలో పలు సమస్యలు తలెత్యాయని మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నివాసానికి వెళ్లి వినతి పత్రం అందించారు. అలాగే శంకర్ పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ కు కూడా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వెంచర్ లో పలు సమస్యలు తలెత్యాయని తెలిపారు. రోడ్లు ఘోరంగా తయారయ్యాయని వర్షం పడితే బురదమయంగా మారిపోతున్నాయని దీంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. బురదలోనే పడి దెబ్బలు తగిలించుకుంటున్నారని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. మురుగునీరు ముందుకు వెళ్లక ఇళ్లలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనే గొల్లవాగు ఉందని అందులో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయని, వాగులో నీరు ఉండడంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయని, దీంతో కాలనీవాసులు రోగాల పాలవుతున్నారని తెలిపారు. వెంటనే వాగులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ అయిననాటి నుండి వెంచర్ల లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని చెప్పారు. అధికారులు తమ కాలనీలో సందర్శించి తమకు కావలసిన మౌలిక వసతులు రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ సరి చేయాలని కోరారు. కాలనీలో పార్కు ఉందని, ఆ పార్కును కూడా అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో విన్నవించారు. కాగా ఈ సమస్యల విషయం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తేవాలని, ఆయనను కలిసి సమస్యలు చెప్పాలని ఎమ్మెల్యే సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు జలాలుద్దీన్, సభ్యులు గోపాల్, అడవయ్య, రఘుపతి రెడ్డి, నరసింహులు, రమేష్, సంజీవ్ కుమార్, కృష్ణ, మమతారెడ్డి, యాదయ్య, కృష్ణ, తదితరులు.

# నో హెల్మెట్ -నో ఎంట్రీ లోగోను ఆవిష్కరించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.

**- రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపండి.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వాహనాలను నడిపి తమ ప్రాణాలు కాపాడుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ పై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలీమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోకూడదని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడిపితే తప్పనిసరిగా ప్రమాదాలు జరుగుతాయని, వేగ నియంత్రణలో వాహనాలు నడపాలని తెలిపారు. పోలీసులు సూచించిన భద్రతను ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన చేసుకోవాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను వాడాలన్నారు. అలాగే వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చేవెళ్ల డివిజన్ ఏసిపి కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తప్పనిసరిగా వాహనదారులు తమ వాహనాలను వేగ నియంత్రణలో నడుపుకోవాలని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు నేటి నుండి తప్పని సరిగా హెల్మెట్లు తలపై పెట్టుకుని వాహనాలు నడపాలన్నారు. ఇకపై ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడపాలని తెలిపారు. హెల్మెట్ లేకుంటే ఆయా కార్యాలయాలకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటారని చెప్పారు. నో హెల్మెట్ -నో ఎంట్రీ లోగోను ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆవిష్కరించారు. వాహనాలు వేగ నియంత్రణలో నడుపుతామని వచ్చిన వారితో సీఐ ప్రమాణం చేయించారు .ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ గౌడ్, శంకర్ పల్లి ఏఎంసి చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ పలు గ్రామాల సర్పంచులు, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**- ఆలయంలో 16వ వరకు జాతర మహోత్సవాలు**





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**
ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక జాతరోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామి కళ్యాణంలో రాజబొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ దేశం నారాయణ గౌడ్, రాజబొల్లారం గ్రామస్తులు మాలోత్ రాజు, దీపక్ లు పాల్గొన్నారు. మాలోత్ రాజు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 16 వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. బుధవారం స్వామి కళ్యాణం తో పాటు సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందన్నారు. 15న స్వామివారి సామూహిక కళ్యాణము, కుంకుమార్చన, 16న జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి యేడు సంక్రాంతి పర్వదినాన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతరలో మేడ్చల్ జిల్లా నుండే కాకుండ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు స్వామి దర్శనానికి వస్తారని చెప్పారు.

# మేడ్చల్ లో నెలకొన్న నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య తీర్చిన రాఘవేంద్ర గౌడ్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**
మేడ్చల్ లో నెలకొన్న నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ సర్కిల్లో గల కింది బస్తీలో కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ గౌడ్ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ నీటి సమస్య వల్ల కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారికి నీటిని అందజేయడం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే మేడ్చల్లో నీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

# రాయవరం లో ముగ్గుల, క్రీడా పోటీలు నిర్వహించినా సర్పంచ్ రమేష్ గౌడ్

**ముఖ్య ఆతిథిగా లుగా బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి.. దేవి రవీందర్.**

**- సర్పంచ్ రమేష్ గౌడ్ ను అభినందించినా ఆతిథులు**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని రాయవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఒవాలీబాల్ టోర్నమెంట్ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ అద్వర్యం లో నిర్వహించారు. వాలీబాల్ లో మొదటి బహుమతి3000/వేల నగదు షీల్డ్ జట్టు కుక్కల రాజు యాదవ్ ., రెండవ బహుమతి 2000/నగదు షీల్డ్ సళ్ళ స్వామి లకు ముఖ్య అతిథులుగా విచ్చేసినా గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఒ మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, దేవి రవీందర్ అందించారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో యువత క్రీడా స్ఫూర్తి కలిగి ఉండడం సంతోషించా దగ్గ విషయం. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధరుఢ్యనికి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఇలాంటి క్రీడలను,మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం పట్ల రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్ ను బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి, దేవి రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవి రవీందర్ కి అన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చిన్ని కృష్ణ కి తాజా మాజీ సర్పంచ్ కుక్కల కనకరాజు, మాజీ సర్పంచ్ గణేష్ , గ్రామ పాలక వర్గం పాల్గొన్నారు.క్రీడల మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్నా, మరియు ఈ కార్యక్రమంనికి సహకరించినా తాజా , మాజీ సర్పంచ్.ప్రస్తుత పాలక వర్గం,యువకులు, పెద్దలు,మహిళలకు సర్పంచ్ రమేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొండాపూర్ లో విజేతలకు బహుమతులు అందచేసిన ఎస్ఐ సుభాష్ గౌడ్





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మనోహరాబాద్ మండలం లోని కొండాపూర్, కుచారం తదితర గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ బహుమతులు అందచేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ గాలిపటాలకు నిషేధిత మంజా వాడవద్దు అని గాలిపటం ఎగురావేసే తప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా కుచారం గ్రామంలో నేచర్ ఐకన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. అనంతరం విజేతలకు సర్పంచ్ చిత్ర బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం చిన్నారులకు గాలిపటాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులు యువత పాల్గొన్నారు.

# ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం : మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ (ఆంజనేయులు )(**
పజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అర్రిఇవే .అలివె కార్యక్రమంలో భాగంగా రేగోడ్ మండలం చౌదరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం అదనపు ఎస్పీ .మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.ఇంటి ముందర వేసే ప్రతి ముగ్గు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విలువలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగాన్ని నివారించడం, రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ సూచికలను గమనిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అదనపు ఎస్పీ . అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య, గ్రామ సర్పంచ్ రాయిపల్లి సురేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లింగారెడ్డిపేట్ గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**- సర్పంచ్ శివగౌని పెంటగౌడ్...**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
ముందుగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కి మరియు మనోహరాబాద్ మండలశీ లింగారెడ్డి పేట్ గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, ప్రతి ఒక్కరి జీవితలలో నూతన వెలుగులు నింపి, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# కుచారం నేచర్ యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

**- పాల్గొన్న గ్రామస్తులు.పాలకవర్గం సభ్యులు**







**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మనోహరాబాద్ మండలం లోని కుచారం, కొండాపూర్ తదితర గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కుచరం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను నేచర్ ఐకాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, సర్పంచ్ చిత్ర రఘు,ఉప సర్పంచ్ ఆంజనేయులు, పాలకవర్గం సభ్యుల తో కలిసి లు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుచారం గ్రామంలో నేచర్ ఐకన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో యువతులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు, ఈ వేడుకలు గ్రామంలో ఘనంగా జరిగాయి. అనంతరం విజేతలకు సర్పంచ్ చిత్ర బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం చిన్నారులకు గాలిపటాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులు, యువత పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఘోరం 600 వీధికుక్కల మృతి పోలీసులకు ఫిర్యాదు!



**కామారెడ్డి జిల్లా:** కామారెడ్డి జిల్లాలో మానవత్వం మంటగలిసే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాల్లో సుమారు 600కు పైగా వీధి కుక్కలను దారుణంగా చంపేశారు. పాల్వంచ, ఫరీద్‌పేట్, బండరామేశ్వర్‌పల్లి, భవానీపేట, వాడి గ్రామాల్లో ఈ దారుణం జరిగింది. కుక్కల బెడద ఎక్కువగా ఉందనే నెపంతో ఇలా సామూహికంగా వాటిని అంతం చేయడం ఇప్పుడు స్థానికంగా పెద్ద కలకలం రేపుతోంది. ఈ దారుణానికి సంబంధించి గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల పైనే ఆరోపణలు వస్తున్నాయి. వారి ఆధ్వర్యంలోనే కుక్కలకు విషం పెట్టి చంపించారని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్య ఉంటే వాటికి సంతానోత్పత్తి నియంత్రణ ఆపరేషన్లు చేయించాలి కానీ, ఇలా ప్రాణాలు తీయడం చట్టవిరుద్ధమని వారు మండిపడుతున్నారు. విషయం తెలుసుకున్న జంతు హక్కుల కార్యకర్తలు వెంటనే స్పందించారు. మూల రజని, అనిత, భాను ప్రకాష్, గోవర్ధన్ బృందం మాచారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. కుక్కలను ఎక్కడెక్కడ పాతిపెట్టారో ఆ ప్రాంతాలను గుర్తించి పరిశీలించారు. మూగజీవులను పొట్టనబెట్టుకున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు మరియు జంతు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల వ్యవహారం బస్వరాజ్ఞ భారీ స్కామ్ లగ్జరీ కార్లు థయ్‌లాండ్ టూర్లు

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ సాక్షిగా సాగు భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల మళ్లింపు వ్యవహారంలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ భారీ కుంభకోణానికి ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న యాదగిరిగుట్టకు చెందిన బస్వరాజ్ అనే వ్యక్తి ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి రూ. కోట్లు కొల్లగొట్టినట్లు విచారణలో తేలింది. జనగామ కేంద్రంగా బయటపడిన ఈ 'డిజిటల్ దోపిడీ' వెనుక ఆధునిక హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్ బర్ప్ సూట్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు బస్వరాజ్.. కేవలం రిజిస్ట్రేషన్ ఛార్జీల మళ్లింపు ద్వారానే ఏకంగా రూ. 11 కోట్లు వెనకేసినట్లు సమాచారం. ఈ అక్రమ సంపాదనతో అతను అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపాడు. ఖరీదైన ఫార్చ్యూనర్ కార్లు కొనడమే కాకుండా, పదేపదే థయ్‌లాండ్ వంటి విదేశీ పర్యటనలు చేస్తూ ఎంజాయ్ చేసేవాడని పోలీసులు గుర్తించారు. ఇతనికి పాండు అనే మరో వ్యక్తి సహకరించినట్లు తెలుస్తోంది. బస్వరాజ్ వద్ద 1,200కు పైగా రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం ఈ దోపిడీ తీవ్రతను అద్దం పడుతోంది. ఈ కుంభకోణంలో 'బర్ప్ సూట్' సాఫ్ట్‌వేర్‌ను నిందితులు అద్భుతంగా వాడుకున్నారు.




సాధారణంగా రైతులు రిజిస్ట్రేషన్ ఛార్జీలను నగదు రూపంలో ఆన్‌లైన్ సేవా కేంద్రాల్లో చెల్లిస్తారు. ఉదాహరణకు ఒక రైతు రూ. 15,000 ఛార్జీ ఇస్తే.. నిర్వాహకులు అందులో కేవలం రూ. 150 మాత్రమే బ్యాంకుకు చెల్లించేవారు. అయితే బర్ప్ సూట్ సాఫ్ట్‌వేర్ ద్వారా బ్యాంకింగ్ డేటాను ఇంటర్సెప్ట్ చేసి ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం రూ. 15 వేలు జమ అయినట్లు తప్పుడు రశీదులు సృష్టించేవారు. ఇలా ఒక్కో లావాదేవీలో వేల రూపాయలు దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారు. ప్రాథమిక విచారణ ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,800 లావాదేవీల్లో అక్రమాలు జరిగినట్లు, దీనివల్ల ప్రభుత్వానికి రూ. 52 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తేలింది. ముఖ్యంగా జనగామ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఈ అక్రమాలు తారస్థాయిలో జరిగాయి. ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా బయటకు రాకుండా ఉండేందుకు నిందితులు వారికి భారీగా 'మామూళ్లు' ముట్టజెప్పినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు సమాచారం. ఈ భారీ స్కామ్‌పై ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ, పోలీస్, రిజిస్ట్రేషన్ విభాగాలతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బస్వరాజ్ లాంటి నిందితులు పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఎలా వాడుకున్నారనే కోణంలో విచారణ ముమ్మరంగా సాగుతోంది.

## హైదరాబాద్ అల్వాల్‌లో కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం

అల్వాల్ ప్రాంతంలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ట్రూవేల్యూ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు షోరూం అంతటా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆకాశంలోకి దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు వారు తీవ్రంగా శ్రమిస్తున్నారు. షోరూంలో కార్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది క్షేమంగా బయటపడ్డారా లేదా అనే సమాచారం ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ మంటలు అంటుకున్నాయా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ప్రమాదం కారణంగా షోరూం చుట్టుపక్కల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆస్తి నష్టం భారీగానే ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



## రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలేమో

**హైదరాబాద్:** జర్నలిస్టుల అరెస్టుపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్త చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంలో సీరియల్స్‌లో మాదిరి 8 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు. ఎప్పుడో రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేశ్‌పైనా సిట్ వేశారని మెతుకు ఆనంద్ తెలిపారు. కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి.. స్టాండ్ అంటే నిలబడాలేమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు మా వాళ్లను బెదిరించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే సిట్ వేశారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా అర్ధరాత్రి బుల్లెట్ మీద పోతున్నాడని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని అన్నారు. ఇంత విషమిచ్చి చంపండని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటి ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేశారని మెతుకు ఆనంద్ గుర్తుచేశారు. బిల్లులు చెల్లించేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా కమీషన్లపై ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. దానిపై కదా సిట్ వేయాల్సింది అని అన్నారు. తుపాకీ పెట్టి బెదిరించి రూ.300 కోట్లు అడిగారని మంత్రి కొండా సురేఖ కూతురు చెప్పారు.. దానిపై కదా సిట్ వేయాల్సిందని అన్నారు. ములుగు జిల్లాలో మంత్రి ఇసుక దందా చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. దానిపై రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. వికారాబాద్‌లో ఎవరిని కదిలించినా కమీషన్లే అని విమర్శించారు. పోలీసుల దగ్గర మామూళ్లు, ట్రాన్స్‌ఫర్లకు కమీషన్లు అడుగుతున్నారని తెలిపారు. మోమిన్‌పేటలో రెండేళ్లలో ముగ్గురు సీఐలు మారారని తెలిపారు.



## గొంతుకోసిన చైనా మాంజా వాహనదారుడు మృతి



**సంగారెడ్డి జిల్లా, జనవరి 14:** సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ రాష్ట్రానికి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే, ఇవాళ(బుధవారం) బైక్‌పై వెళుతుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వేళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి – వచ్చే నెల నుంచి పనులు!

**కాళేశ్వరం:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి పెట్టింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే మరమ్మతులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరమ్మతులకు డిజైన్లు అందించేందుకు బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో ముందుకొచ్చిన ఆర్ఫీ ఇండియాను ఎంపిక చేసినట్లు నీటి పారుదల అధికారులు సీఎంకు చెప్పారు. వచ్చే నెల నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆనకట్టలతో పాటు ప్రాజెక్టులపై సీఎం సమీక్ష : రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. శుక్రవారం ప్రారంభించనున్న చనకా-కొరాటా, సదర్మాట్ ఆనకట్టలతో పాటు చిన్న కాళేశ్వరం, దేవాదుల సహా గోదావరి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు, ఇంకా చేయాల్సిన భూసేకరణ, అందుకోసం అవసరమయ్యే వ్యయం తదితర అంశాల గురించి ఆరా తీశారు. ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియలపై సీఎం ఆరా : వీలైనంత త్వరగా భూసేకరణ సహా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నారు. భూసేకరణ కోసం నిధుల ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియ పురోగతిపైనా సీఎం ఆరా తీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతుల కోసం డిజైన్ కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు అధికారులు వివరించారు. బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో వచ్చిన ఆర్ఫీ ఇండియాను ఎంపిక చేసినట్లు చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టులరై సీఎం రేవంత్?రెడ్డి సమీక్ష – మరో నెలలో బ్యారేజీల మరమ్మతులు ప్రారంభమయ్యే అవకాశం పూర్తి స్పష్టత తర్వాతే ప్రక్రియ ప్రారంభం : ఇప్పటికే సీడబ్ల్యూపీఆర్?ఎస్? ఆధ్వర్యంలో మూడు ఆనకట్టల వద్ద పరీక్షలు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నారం, సుందిళ్లలో ఫిబ్రవరి నుంచి అన్ని పనులు సమాంతరంగా చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. మేడిగడ్డ విషయంలో పూర్తి అవగాహన, స్పష్టత వచ్చిన తర్వాతే మరమ్మతుల ప్రక్రియ ప్రారంభించాలని భావిస్తున్నారు. కన్సల్టెన్సీ ఇచ్చిన డిజైన్లను కేంద్ర జల సంఘం పరిశీలించి ఆమోదించిన తర్వాతే మరమ్మతుల విషయంలో ముందుకెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. పోలవరం-నల్లమలసాగర్‌కు సంబంధించి సుప్రీంకోర్టు విచారణలో వచ్చిన అంశాలు, తదుపరి కార్యాచరణ సహా ఇతర అంశాలపై ముఖ్యమంత్రి చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేత దృష్టి : కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. సుమారు రూ.లక్ష కోట్లు వ్యయం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముందుకెళ్లే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. కుంగిన మేడిగడ్డ సీపేజీ, ఇసుకమేట సమస్య ఎదుర్కొంటున్న ఇతర బ్యారేజీల విషయంపై దృష్టి సారించింది. ఎన్?డీఎస్?ఏ సిఫార్సుల అమలు, జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్?, విజిలెన్స్? నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటూనే, ఇతర పనులను చేయాలని నిర్ణయించింది. ఇందులో ప్రత్యేకించి ఎల్లంపల్లి నుంచి దిగువన అన్ని రకాల పనులను పూర్తి చేసి, ఆ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడానికి ఏం చర్యలు తీసుకోవాలన్న అంశంపై ప్రణాళికలు చేస్తుంది.



## భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారం

**హైదరాబాద్ :** సాగు భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జనగామ కేంద్రంగా జరిగిన ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారంలో అక్రమార్కులు 'బర్ప్ సూట్' అనే ఆధునిక సాఫ్ట్‌వేర్ వాడినట్లు వెలుగులోకి వచ్చింది. చలానాల చెల్లింపు ప్రక్రియలోకి చొరబడ్డ నిందితులు, ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి అక్రమాలకు పాల్పడి ఉంటారని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలాకాలంగా ఇది జరుగుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. జనగామలోని ప్రైవేటు ఆన్‌లైన్ కేంద్రం ద్వారా జరిగిన ఒక లావాదేవీలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఖాజానాకు రూ.52 కోట్ల నష్టం : ఈ ఉదంతం బయటకు రావడంతో రెవెన్యూ అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో మొత్తం 4,800 లావాదేవీల ద్వారా ప్రభుత్వ ఖాజానాకు రూ.52 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు తేలింది. రంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇలాంటి లావాదేవీలు అత్యధికంగా జరిగినట్లు గుర్తించారు. ఈ అక్రమాలపై విచారణకు ప్రభుత్వం రెవెన్యూ, పోలీసు, రిజిస్ట్రేషన్? తదితర విభాగాలకు చెందిన అధికారులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే స్లాట్లు బుక్ చేసిన ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. పోర్టల్‌లోని లోపాలను అడ్డం పెట్టుకొని నిందితులు అక్రమాలకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.



## మేడారంలో కొనసాగుతున్న ముందస్తు మొక్కులు

**తాడ్వాయి(ములుగు):** మేడారంలో వనదే వతలు సమ్మక్క-సారలమ్మలను భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. తల్లుల గద్దెలకు పూజలు చేసి కోరికలు తీరాలని వేడుకున్నారు. ప్రకృతి దేవతలుగా కొలువైన అమ్మ వార్లను దర్శించుకుని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె సారె, ఎత్తు బంగారం(బెల్లం), కొబ్బరికాయలు, యాట మొక్కులు సమర్పించుకున్నారు. 30వేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికా రులు తెలిపారు. భక్తుల రాకతో గద్దెల పరిసరాలు, దేవస్థా నం ప్రాంగణం రద్దీగా మారాయి. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలతో డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, సమ్మక్క- సారలమ్మల నామస్మరణల తో మేడారం పరిసరాలు, దేవస్థానం మార్మోగింది. వనదేవ తలను దర్శించుకున్న భక్తులు పరిసరాల్లో విడిది చేసి బంధుమిత్రులతో విందు భోజనాలు చేశారు. రోడ్లపై దుబ్బ తొలగింపు తాడ్వాయి: మహాజాతర సందర్భం గా జరుగుతున్న అభివృద్ధి పనులతో రోడ్డు మట్టి, దుబ్బతో నిండిపోయాయి. దీంతో పారిశుధ్య కార్మికుల ద్వారా అధికారులు రోడ్లపై ఉన్న దుబ్బను తొలగించారు. అంతేకాకుండా రోడ్లు శుభ్రం చేసే ప్రత్యేక యంత్రాలతో రాత్రి సమయాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని డీపీవో వెంకయ్య తెలిపారు. అదనపు కార్మికులతో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నామని అన్నారు. దేవస్థానంలో పూజిత వృక్షాలుతాడ్వాయి: మేడారం దేవస్థానంలో వ నదేవతల దేవతా వృక్షాలు, పూజి త వృక్షాలను భక్తులకు తెలిసేలా అధికారులు నాటుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సమ్మ క్క- సారలమ్మల గద్దెల దేవస్థా నం పరిసరాల్లో అధికారులు వృ క్షాలను నాటారు. దేవస్థానం ఆధునికీకరణ పనుల్లో భాగంగా చే పట్టిన అభివృద్ధి పనుల్లో ఈ వృక్షా లను అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. మొబైల్ మరుగుదొడ్లు. తాడ్వాయి: మేడారానికి ముందస్తుగా తరలివస్తున్న మహిళా భక్తుల కోసం అధికారులు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండ్, దేవస్థానం పరిసరాలు, జంపన్నవాగు, చిలకలగుట్ట, దేవస్థానం సమీపంలోని పార్కింగ్ వద్ద వీటిని అందుబాటులోకి తెచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సౌకర్యాల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ఈ మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చిలకల గుట్టకు దారి. తాడ్వాయి: మహాజాతర సందర్భం గా సమ్మక్క గద్దెకు వచ్చే చిలకలగద్దె దారిని అధికారులు కార్మికులతో మంగళవారం శుభ్రం చేశారు. ఈ నెల 29న సమ్మక్క దేవత ప్రభుత్వ లాంఛనాలతో గద్దెకు చేరుకోవడం తెలిసిందే. అయితే రెండు సంవత్సరాలుగా గేటు మూసి ఉండటంతో గుట్టకు వెళ్లేదారిలో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి. మహాజాతర ఏర్పాట్లలో భాగంగా అధికారులు సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు



# సెంచరీతో రాణించిన కేఎల్ రాహుల్



రాజ్?కోట్ వేదికగా న్యూజిలాండ్?తో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ ఇన్నింగ్స్? ముగిసింది. తొలి ఇన్నింగ్స్?లో బ్యాటింగ్? చేసిన టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (112లి) సూపర్ సెంచరీ?తో ఆకట్టుకున్నాడు. శుభ్?మన్ గిల్ (56 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో క్రిస్టియన్ క్లర్క్ 3, కైల్ జెమీసన్, జాక్రీ, లెనెక్స్?, మిచెల్ బ్రేస్?వెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.రాణించిన ఓపెనర్లుటాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన భారత్? తొలుత పరుగులు చేసేందుకు బాగా కష్టపడింది. ఓపెనర్లు రోహిత్ శర్మ (24 పరుగులు), గిల్ నెమ్మదిగా ఆడారు. తొలి ఐదు ఓవర్లకు స్కోర్ 10 పరుగులే. ఆ తర్వాత ఈ ఇద్దరూ జోరు పెంచారు. బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. దీంతో 10 ఓవర్లకు టీమ్ఇండియా స్కోర్ 57-0కు చేరింది. ఇక ఓపెనర్లు గాడిలో పడ్డారనుకునేలోపు రోహిత్?ను క్లార్క్ పెవిలియన్ చేర్చి షాకిచ్చాడు. 12.2 ఓవర్ వద్ద 70 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెర పడింది. ఆ తర్వాత కోహ్లీతో గిల్ ఇన్నింగ్స్?ను నడిపించాడు. హాఫ్ సెంచరీ అనంతరం జేమిసన్ బౌలింగ్?లో గిల్ ఔటయ్యాడు. దీంతో 99కే ఓపెనర్లు పెవిలియన్ చేరారు. ఇక వరుసగా శ్రేయస్ అయ్యర్ (8), విరాట్ కోహ్లీ (23)ని క్లార్క్? ఔట్ చేసి తీవ్రంగా దెబ్బకొట్టాడు. ఈ దశలో కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా (27) ఆచితూచి ఆడారు.ఇన్నింగ్స్ సాఫీగా సాగుతుందనుకునేలోపు జడ్డూను బ్రేస్?వెల్ పెవిలియన్?కు పంపాడు. ఆ తర్వాత నితీశ్ కుమార్ (20) కూడా వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యాడు. కానీ, మరోవైపు రాహుల్ మాత్రం నిలకడగా ఆడుతూ స్కోర్?ను పెంచాడు. ఈ క్రమంలోనే వన్డే కెరీర్?లో ఎనిమిదో సెంచరీ అందుకున్నాడు.

# కేవలం రోజుకు రూ.200తోనే రూ.10 లక్షలు సృష్టించవచ్చు



మీరు రోజువారీ చిన్న చిన్న పొదుపులు చేయడం ద్వారా గణనీయమైన మూలధనాన్ని కూడబెట్టుకోవాలని ప్లాన్ చేస్తుంటే, సురక్షితమైన పెట్టుబడిని నిర్ధారించడమే కాకుండా అద్భుతమైన రాబడిని అందించే పొదుపు పథకం కోసం చూస్తున్నట్లయితే, పోస్ట్ ఆఫీస్ నిర్వహించే ప్రభుత్వ పథకాలు మీకు ఉపయోగకరంగా ఉంటాయి. ఇండియన్ పోస్ట్ పిల్లలు, వృద్ధులు, మహిళల కోసం చిన్న పొదుపు పథకాలను నిర్వహి స్తుంది. ఈ పథకాలలో ఒకటి పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం. దీనిలో మీరు రోజుకు కేవలం 200 రూపాయలు ఆదా చేయడం ద్వారా రూ. 10 లక్షలకు పైగా సంపాదించవచ్చు.ప్రభుత్వం:పోస్ట్ ఆఫీస్ ఆర్డీ పథకం కింద 6.7% బలమైన వడ్డీ రేటును అందిస్తుంది. కేవలం రూ.100 తో ఖాతాను తెరవవచ్చు. పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలలో పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వమే హామీ ఇస్తుందని, ఈ పథకాలలో పెట్టుబడులను పూర్తిగా రిస్క్-రహితంగా చేస్తుందని గమనించాలి.పోస్ట్ ఆఫీస్ ఆర్డీ పథకానికి ఐదు సంవత్సరాల మెచ్యూరిటీవ్యవధి ఉంటుంది. దీనిని మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు. ఇది ఇంకా ఎక్కువ ప్రయోజనాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. ఈ పథకంలో గణనీయమైన మూలధనాన్ని కూడబెట్టుకోవడానికి చిన్న పొదుపులు చేయవచ్చు. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా వారి సమీప పోస్టాఫీసులో ూరా =ఱ పథకం కింద ఖాతాను తెరవవచ్చు.మీరు మీ పెట్టుబడిపై రుణం కూడా తీసుకోవచ్చు:

పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం కింద ఖాతా తెరవడంతో పాటు, పెట్టుబడిదారులు రుణం కూడా పొందుతారు. దీని వలన =ఱ పథకం మరింత ప్రత్యేకమైన, ప్రజాదరణ పొందిన పోస్ట్ ఆఫీస్ పథకంగా మారుతుంది. పెట్టుబడిదారులు తమ పెట్టుబడిపై రుణం తీసుకోవాలనుకుంటే కొన్ని నియమాలు ఏర్పాటు చేశారు. ఈ నియమాల ప్రకారం, ఖాతా ఒక సంవత్సరం పాటు అమలులో ఉన్న తర్వాత డిపాజిట్ మొత్తంలో 50% వరకు రుణం పొందవచ్చు. 2% వడ్డీ రేటు మాత్రమే వర్తిస్తుంది.రికరింగ్ డిపాజిట్ పథకంలో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలతో పాటు, ఈ ప్రభుత్వ పథకం పెట్టుబడిని మెచ్యూరిటీ వ్యవధికి మించి పొడిగించడానికి అనుమతించడమే కాకుండా, అకాల ముగింపు ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. పెట్టుబడిదారులు కోరుకుంటే మూడు సంవత్సరాల తర్వాత ఈ ఎంపికను ఉపయోగించుకోవచ్చు. ఖాతాదారుడు మరణిస్తే, నామినీ ఆదాయాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు కోరుకుంటే పెట్టుబడిని కొనసాగించవచ్చు.

# టాప్‌లోకి దూసుకెళ్లిన విరాట్ కోహ్లీ
## నాలుగేళ్ల తర్వాత తొలిసారి నెం 1 బ్యాటర్‌గా

: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్? ప్లేస్?కు చేరుకున్నాడు. ప్రస్తుతం విరాట్ 785 రేటింగ్స్?తో నెం.1 ర్యాంక్?లో ఉన్నాడు. గత నాలుగేళ్లలో వన్డే ర్యాంకింగ్స్?లో నెం.1 పొజిషన్?కు చేరుకోవడం విరాట్?కు ఇదే తొలిసారి. అతడు చివరిసారిగా 2021 జులైలో వన్డేల్లో నెం1 ర్యాంక్? సాధించాడు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ 784 రేటింగ్స్?తో రెండు స్థానంలో ఉన్నాడు. టాప్?లో విరాట్?కు, డారిల్ మిచెల్?కు ఒకే రేటింగ్ పాయింట్ తేడా ఉండడం గమనార్హం.ఇక స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ టాప్ నుంచి మూడో ప్లేస్?కు పడిపోయాడు. గత కొన్నిరోజులుగా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ టాప్?లో ఉన్నాడు. అయితే రీసెంట్?గా న్యూజిలాండ్?తో జరిగిన తొలి వన్డేలో రోహిత్ స్వల్ప స్కోర్‌కే ఔటయ్యాడు. అదే సమయంలో విరాట్ గత ఐదు వన్డే మ్యాచ్?ల్లో 50౦ స్కోర్లు సాధించాడు. దీంతో కోహ్లీ ఒక స్థానం మెరుగుపర్చుకోగా, రోహిత్? రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 775 రేటింగ్స్?తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.టాప్ -5 బ్యాటర్లు

విరాట్ కోహ్లీ (భారత్) - 785 రేటింగ్స్‌డారిల్ మిచెల (న్యూజిలాండ్)- 784 రేటింగ్స్‌రోహిత్ శర్మ (భారత్)- 775 రేటింగ్స్‌ఇబ్రహీమ్ జర్దాన్ (అఫ్గానిస్థాన్)- 764 రేటింగ్స్‌శుభ్?మన్ గిల్ (భారత్)- 725 రేటింగ్స్‌విరాట్ ఏ5గతేడాది సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్?లో విరాట్ అత్యుత్తం ప్రదర్శన చేశాడు. మూడు మ్యాచ్?ల సిరీస్?లో విరాట్ రెండు సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సహా 303 పరుగులు చేసి ఔరా




అనిపించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. అంతకుముందు ఆస్ట్రేలియా సిరీస్?లో మూడో మ్యాచ్?లో హాఫ్ సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుతం కివీస్?తో జరుగుతున్న సిరీస్?లోనూ తొలి

# భారత్‌ను హైయెస్ట్ రిస్క్ కేటగిరిలో పెట్టిన ఆస్ట్రేలియా




భారత్‌ను అత్యంత ప్రమాదకర కేటగిరిలో పెట్టింది ఆస్ట్రేలియా. వినేందుకు కాస్త ఆశ్చర్యంగా ఉన్నా.. ఇది నిజం. ఆస్ట్రేలియాలో విద్యార్థులకు వీసాలు మంజూరు చేసే అంచనా ఫ్రేమ్‌వర్క్ ఘాా1 (అత్యల్ప ప్రమాదం) నుండి ఘాా3 (అత్యధిక ప్రమాదం) వరకు ఉంటుంది. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో భారత్‌ను ఘాా3 కేటగిరిలో పెట్టింది కంగారు కంట్రీ. భారత్ నుంచి సాధారణంగా వేల మంది విద్యార్థులు ఆస్ట్రేలియాకి వెళ్లి చదువుతున్నారు. ఈ క్రమంలో ఈ ఘాా3 కేటగిరి ఎలాంటి ప్రభావం చూపుతుందో అని విద్యార్థలు ఆందోలన చెందుతున్నారు. ఈ మార్పుతో విద్యార్థులకు సంబంధించిన ప్రతీ అంశం మరింత క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.ఈ మార్పులు జనవరి 8 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పు సమస్యల ప్రభావవంతమైన నిర్వహణకు సహాయపడుతుంది, అదే సమయంలో ఆస్ట్రేలియాలో నాణ్యమైన విద్యను కోరుకునే నిజమైన విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తూనే ఉంటుంది అని ఆస్ట్రేలియా తెలిపింది. భారత్‌తో పాటు నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్ వంటి అనేక ఇతర దక్షిణాసియా దేశాలు కూడా ఘాా3 కేటగిరీలో చేర్చింది ఆసీస్. పాకిస్తాన్ ఈ అత్యధిక ప్రమాద శ్రేణిలోనే ఉంది.డాక్యుమెంటేషన్‌నివేదిక ప్రకారం.. విద్యార్థులు ఇప్పుడు ఫైనాన్షియల్ స్టేటస్, ఆంగ్ల ప్రావీణ్యం, నిజమైన తాత్కాలిక ప్రవేశ ఉద్దేశ్యాలు, ఇతర ప్రమాణాలకు సంబంధించిన విస్తృతమైన రుజువులను అందించాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ఇమ్మిగ్రేషన్ శాఖ మాజీ డిప్యూటీ సెక్రటరీ అబుల్ రిజ్వి మాట్లాడుతూ.. అధిక రిస్క్ స్థాయిలకు మరిన్ని డాక్యుమెంటేషన్ అవసరమని, అధికారులు డాక్యుమెంటేషన్‌ను పరిశీలిస్తారని అన్నారు. వారు ట్రాన్స్‌క్రిప్ట్‌లను తనిఖీ చేయడానికి సంస్థలకు ఫోన్ చేస్తారు. ఫైనాన్షియల్ స్టేటస్ కోసం బ్యాంకును సంప్రదించవచ్చు అని ఆయన అన్నారు. భారతదేశంలో ఇటీవల జరిగిన భారీ నకిలీ డిగ్రీల వ్యవహారం ఈ మార్పుకు కారణం కావచ్చని ఆయన అన్నారు.కేరళ నకిలీ డిగ్రీ రాకెట్అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు 10 లక్షలకు పైగా వ్యక్తుల మోసపూరిత పత్రాలను సరఫరా చేసిన నకిలీ సర్టిఫికేట్ రాకెట్‌ను కేరళ పోలీసులు బయటపెట్టారు. ఈ మోసానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడంలో ప్రధాన మంత్రి ఆంటోనీ అల్బనీస్ ప్రభుత్వం విఫలమైందని ఆస్ట్రేలియా సెనేటర్ మాల్కం రాబర్ట్స్ ఆరోపించారు. భారతదేశంలోని పోలీసులు 22 విశ్వవిద్యాలయాల నుండి 100,000 నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారని, వాటిలో 1 మిలియన్ కంటే ఎక్కువ మంది విదేశాలలో ఉద్యోగాల కోసం ఉపయోగించిన అవకాశం ఉందని ఆరోపించారు.

# తోపు ప్లేయర్లను వదిలి పెట్టి 1000రన్స్ కూడా లేని ప్లేయర్‌ను సెలక్ట్ చేయడం పై దుమారం



న్యూజిలాండ్‌తో మిగిలిన రెండు వన్డేల కోసం భారత సెలక్షన్ కమిటీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. గాయం కారణంగా దూరమైన ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఢిల్లీ కుర్రాడు ఆయుష్ బదోనీని జట్టులోకి పిలిచింది. అయితే ఈ ఎంపికపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 1000 పరుగులు కూడా చేయని ఆటగాడికి జాతీయ జట్టులో చోటు ఎలా ఇస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఆకాష్ చోప్రా స్పందిస్తూ.. ఇది ఒక అన్‌పాపులర్ ఛాయిస్ అని కుండబద్దలు కొట్టారు.వాషింగ్టన్ సుందర్ లాంటి ఆఫ్ స్పిన్ వేస్తూ బ్యాటింగ్ చేయగల ఆటగాడు అందుబాటులో లేకపోవడంతో, సెలక్టర్లు బదోనీ వైపు మొగ్గు చూపారు. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీలో బదోనీ బ్యాట్‌తో పెద్దగా రాణించకపోయినా (మూడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 15 పరుగులు), బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకుంటున్నాడు. రైల్వేస్‌పై 3/30, సర్వీసెస్‌పై 1/28 వంటి పొదుపైన గణాంకాలతో ఆకట్టుకున్నాడు. అందుకే సుందర్‌కు సరైన ప్రత్యామ్నాయం దొరకని పరిస్థితుల్లో సెలక్టర్లు ఈ రిస్క్ తీసుకున్నారని ఆకాష్ చోప్రా విశ్లేషించారు.చాలామంది అభిమానులు రియాన్ పరాగ్ లేదా రింకూ సింగ్‌లను ఎందుకు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఆకాష్ చోప్రా సమాధానమిస్తూ.. రియాన్ పరాగ్ సుదీర్ఘ గాయం తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అతడిని వెంటనే వన్డేల్లోకి దించడం రిస్క్ అని సెలక్టర్లు భావించి ఉండవచ్చు. ఇక రింకూ సింగ్ విషయానికొస్తే.. అతను ప్రధానంగా బ్యాటర్, అప్పుడప్పుడు బౌలింగ్ చేస్తాడు. కానీ టీమిండియాకు ఇప్పుడు సుందర్ లాగా కచ్చితంగా 10 ఓవర్ల స్పెల్ వేయగల లేదా ఉపయోగపడే బౌలర్ కావాలి. అందుకే రింకూ కంటే బదోనీకే ప్రాధాన్యత లభించింది.27 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడిన బదోనీ ఇప్పటివరకు 693 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లో 18 వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు (4.54) చాలా బాగుండటం అతనికి ప్లస్ పాయింట్ అయ్యింది. గతేడాది ఇండియా-ఏ తరపున సౌతాఫ్రికా పర్యటనలోనూ 66 పరుగులతో రాణించాడు. గణాంకాలు భారీగా లేకపోయినా, అతనిలోని యుటిలిటీని చూసి సెలక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. మరి ఈ సర్ ప్రైజ్ పిలుపును బదోనీ ఎలా ఉపయోగించుకుంటాడో చూడాలి.

# రూ.55 కంటే తక్కువ ధర కలిగిన ఈ స్టాక్ ధనవంతులను చేసింది.. 2000% రాబడి



గత కొన్ని సంవత్సరాలుగా ూవీజు కంపెనీలు స్టాక్ మార్కెట్లో అసాధారణంగా మంచి పనితీరును కనబరిచాయి. కొన్ని కంపెనీలు మల్టీబ్యాగర్లుగా కూడా తమ పనితీరును నిరూపించాయి. తక్కువ సమయంలోనే 500 నుండి 2000 శాతం వరకు రాబడిని అందిస్తున్నాయి. అలాంటి ఒక కంపెనీ గత ఐదు సంవత్సరాలలో 2000 శాతం రాబడిని అందించింది. దాని షేర్లు నేటికీ పెరుగుతున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా ూవీజు కంపెనీలు స్టాక్ మార్కెట్లో బలంగా పనిచేశాయి. కొన్ని కంపెనీలు మల్టీ-బ్యాగర్‌లుగా కూడా మారాయి. అవి తక్కువ సమయంలోనే 500 నుండి 2000 శాతం వరకు రాబడిని ఇచ్చాయి. ఐదు సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 2000 శాతం రాబడిని ఇచ్చిన అటువంటి కంపెనీ ఒకటి ఉంది. మంగళవారం నాడు వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ షేరు ధర రెండు శాతం పెరిగింది. కంపెనీ ఇప్పుడు మార్కెట్ నుండి పెద్ద మొత్తంలో నిధులను సేకరించబోతోంది. ఈ స్మాల్-క్యాప్ స్టాక్ దీూజులో 2.62 శాతం పెరిగింది. ఈ స్టాక్ మార్కెట్లో ఒక్కో షేరుకు రూ.54.70కి చేరుకుంది.జనవరి 12, 2026 నాటి నివేదికలో నిధుల సేకరణకు సంబంధించి ప్రత్యేక తీర్మానం ఆమోదించబడిందని కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీలోని మెజారిటీ వాటాదారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని కారణంగా కంపెనీ షేర్లు వెంటనే పెరిగాయి. ప్రమోటర్లు, కంపెనీలోని కొంతమంది ప్రమోటర్లు కానివారు వారెంట్లు జారీ చేస్తారు.గత ఒక నెలలో వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ కంపెనీ వాటా మూడు శాతం పెరిగింది. గత ఒక సంవత్సరంలో ఈ వాటా 6 శాతం పెరిగింది. గత మూడు సంవత్సరాలలో కంపెనీ వాటా 230 శాతం పెరిగింది. గత ఐదు సంవత్సరాలలో ఈ వాటా తుఫాను సృష్టించింది. ఈ వాటా 2,000 శాతం పెరిగింది. అక్షయ్ ఛబ్రా, అఫ్రీన్ ఱ ూా ప్రమోటర్లు, ఘాా మహా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ూజజ, కల్లినన్ ఆపర్చునిటీస్ ఇన్కార్పొరేటెడ్ ఎజజ, క్రాఫ్ట్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఫండ్ ూజజ ప్రమోటర్లు కానివి, నిధులను సేకరించడానికి వారెంట్లు జారీ చేస్తాయి. అందువల్ల ఈ స్టాక్ రాబోయే రోజుల్లో మళ్ళీ వార్తల్లోకి వస్తుంది.(నోట్: టీవీ9 ఎప్పుడు కూడా స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడి పెట్టాలని సూచించదు. ఎందులోనైనా ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణులు, ఆర్థిక సలహాదారులను సంప్రదించడం మంచిది.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన డైరెక్టర్ తేజ్ కొడుకు.. భారీ మొత్తంలో టోకరా



సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. ప్రజలను మోసం చేస్తూ కోట్లకు కోట్లు నొక్కేస్తున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు అందరూ ఈ సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. తాజాగా ఓ దర్శకుడి కొడుకు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాడు. మాయమాటలు చెప్పి ఆ దర్శకుడి కొడుకు దగ్గర ఏకంగా రూ. 63లక్షలు కాజేశారు. ఇంతకూ ఆ దర్శకుడు ఎవరో కాదు ఒకప్పుడు తన సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న తేజ. పేమ కథ చిత్రాలకు పెట్టింది పేరు తేజ. తన సినిమాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు తేజ. ప్రస్తుతం ఈ స్టార్ డైరెక్టర్ సినిమాల స్పీడ్ తగ్గించేశారు. తాజాగా తేజ కొడుకు తాజాగా సైబర్ నేరగాళ్ల వలలో పడ్డారు.తేజ కొడుకు అమితవ్ ను కొందరు కేటుగాళ్లు ట్రేడింగ్ లో భారీగా లాభాలు వస్తాయని నమ్మించి ఓ దంపతులు మోసం చేశారు. అమితవ్ వద్ద నుంచి రూ. 63లక్షలు కాజేసినట్లు ఆ దంపతులపై హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సినిమా ఇండస్ట్రీతో సంబంధం లేకుండా బిజినెస్ లో బిజీగా ఉన్నాడు అమితవ్ తేజ. 2025 ఏప్రిల్‌లో మోతీనగర్‌కు చెందిన యార్లగడ్డ అనూష, కొండపనేని ప్రణీత్ దంపతులతో ఆయనకు పరిచయం ఏర్పడింది.ఆతర్వాత అతనికి మాయమాటలు చెప్పి.. ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని, లాభాలు వచ్చేలా చేస్తామని ఒకవేళ నష్టం వస్తే.. తాము నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌ను ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో ఆ దంపతుల మాటలు నమ్మిన అమితవ్.. రూ. 63 లక్షలు పెట్టుబడిపెట్టారు.అతన్ని నమ్మించడానికి వారం రోజుల తరువాత రూ. 9 లక్షలు లాభం వచ్చిందంటూ ఏవో పేపర్స్ తో బురిడీ కొట్టించారు. దీనిని నిజమని నమ్మిన అమితవ్ భారీగా డబ్బును నేరగాళ్ల చేతిలో పెట్టాడు.

# సినిమా బ్లాక్‌బస్టర్.. కానీ.! వీడు హీరోగా దొరికాడేంటి అనుకున్నా



టాలీవుడ్ ఇండస్ట్రీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్ఎస్. రాజమౌళి. బాహుబలి 1 ఌ 2, ఆర్ఆర్ఆర్ సినిమాలతో పాన్ వరల్డ్ స్థాయిలో తెలుగు చిత్రపరిశ్రమను నిలబెట్టిన రాజమౌళి.. ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి 'వారాణసి' సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే.. రాజమౌళి గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశాడు. తన తొలి చిత్రం స్టూడెంట్ నెం.1 ప్రజల మైండ్ నుంచి తీయాలనుకుంటున్నట్టు రాజమౌళి అన్నాడు. ఆ సినిమా చూసినప్పుడల్లా క్రింజ్, ఇమ్ మెచ్యూర్‌గా ఉంటుందని తెలిపాడు. తన కెరీర్ తొలినాళ్లలో ఆ సినిమా చేసినప్పటికీ.. దానిపై తాను అసంతృప్తితో ఉన్నట్టు స్పష్టం చేశాడు. అలాగే తనకు ఇష్టమైన సినిమా ఆర్ఆర్ఆర్ అని తెలిపాడు.దివంగత నటులైన ఎన్టీఆర్, సావిత్రితో కలిసి పనిచేయాలన్నది తన కోరిక అని.. వారిద్దరూ ఇప్పుడు జీవించి ఉంటే వారితో కలిసి పని చేయడానికి ఇష్టపడతానని తెలిపాడు. ఆ ఇద్దరి నటనను తాను ఎంతగానో గౌరవిస్తానన్నారు రాజమౌళి. దర్శకుడు రాఘవేంద్ర రావు.. సీనియర్ ఎన్టీఆర్‌కి ఇచ్చిన మాటతో 'స్టూడెంట్ నెం 1' ప్రాజెక్టు తన దగ్గరకు వచ్చిందని రాజమౌళి చెప్పాడు. అప్పటికే యాడ్స్, సీరియల్స్‌లో దర్శకుడిగా, క్రియేటివ్ డైరెక్టర్‌గా విజయాలు అందుకోవడంతో.. ఈ అవకాశం వచ్చిందన్నాడు.7 వైడ్లు, 4 నోబాల్స్.! పిల్లబచ్చా జట్టుపై 17 బంతులు ఓవర్..అప్పటి 'శాంతి నివాసం' సీరియల్ బాధ్యతలను తన సహ దర్శకుడికి అప్పగించి.. తన మొదటి సినిమా మొదలుపెట్టానని రాజమౌళి చెప్పాడు. ఇక జూనియర్ ఎన్టీఆర్‌ను మొదటిసారి చూసినప్పుడు 'ఓరి దేవుడో.! వీడు దొరికాడేంటి.. నా ఫస్ట్ సినిమాకి' అని అనుకున్నానని.. అయితే తనది 'కుంటి గుర్రంతో రేస్ నెగ్గితే ఇంకా గొప్ప కదా' అనే మెంటాలిటీ అని.. హీరో అంత బాగోకపోయినా మనం బాగా తీస్తే ఎక్కువ పేరు వస్తుందని అనుకుని సినిమా మొదలుపెట్టానని చెప్పాడు. సినిమా మొదలైన 10 రోజులకు ఎన్టీఆర్ నటన ఏంటో.? తనలో అద్భుతమైన నటుడిని గుర్తించానని తెలిపాడు. సింహాద్రి లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ కొంత ఇబ్బందులను ఎదుర్కొందని.. ఆంధ్రావాలా, సాంబ, అశోక్, నరసింహుడు లాంటి హై వోల్టేజ్ యాక్షన్ సినిమాలు సింహాద్రి స్థాయికి చేరుకోలేకపోయాయని రాజమౌళి గుర్తు చేశాడు. యమదొంగకు ముందు రాఖీ సినిమా కొంత ఊరటనిచ్చిందని.. ఆ తర్వాత తామిద్దరం చేసిన యమదొంగ సినిమా యాక్షన్ ఓరియెంటేషన్ కాదని, గ్రాఫిక్స్‌తో ఒక కొత్త తరహా చిత్రంగా నిలిచిందని పేర్కొన్నాడు. జూనియర్ ఎన్టీఆర్ తరచుగా తనతో సినిమా తీస్తేనే హిట్లు వస్తాయని అంటాడని, అయితే వారి మధ్య ఉన్న స్నేహం మాత్రం విజయాలతో రాలేదని రాజమౌళి స్పష్టం చేశాడు.

# యశ్ 'టాక్సిక్' సినిమాకు మరో బిగ్ షాక్.

యశ్ 'టాక్సిక్ణ సినిమా టీజర్ ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. టీజర్ హాలీవుడ్ లెవెల్ లో ఉందని ప్రశంసలు వినిపిస్తున్నప్పటికీ, అనవసరమైన రొమాంటిక్ సీన్లు జోడించారని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. వీటన్నిటి మధ్య టాక్సిక్ సినిమా వరుస ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం (జనవరి 12) 'టాక్సిక్ణ సినిమాపై కొందరు మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఇదే సినిమా విషయంలో కొందరు సెన్సార్ బోర్డు (జదీఖీజ) కు కూడా ఫిర్యాదు చేశారు. 'టాక్సిక్ణ సినిమా టీజర్‌లో అశ్లీల, అనైతిక సన్నివేశాలు ఉన్నాయన్నది చాలా మంది ఫిర్యాదు. ఈ నేపథ్యంలోనే టాక్సిక్ సినిమాకు సర్టిఫికెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త దినేష్ కల్లహల్లి సెన్సార్ బోర్డు (జదీఖీజ)కి ఫిర్యాదు చేశారు. టీజర్‌లో అశ్లీల దృశ్యాలు ఉన్నాయని, ఇవి మైనర్లపై చెడు ప్రభావం చూపుతాయని దినేష్ కల్లహల్లి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సినిమా టీజర్ సామాజిక నైతికత హద్దులు దాటిందని, కాబట్టి ఈ సన్నివేశాలను వెంటనే తొలగించాలని, సినిమా దర్శక, నిర్మాతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దినేశ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.'టాక్సిక్ణ సినిమాపై కర్ణాటక ఆప్ మహిళా విభాగం మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ సినిమా టీజర్‌లోని కొన్ని సన్నివేశాలు అశ్లీలంగా ఉన్నాయని ఆప్ ఆందోళన వ్యక్తం చేసింది. ఎటువంటి వయస్సు హెచ్చరిక లేకుండా పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసిన ఈ దృశ్యాలు మహిళల గౌరవాన్ని కించపరిచేవిగా, కన్నడ సంస్కృతిని అవమానించేవిగా ఉన్నాయని ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ మండి పడ్డారు. సినిమా టీజర్ యూట్యూబ్ లో రికార్డులు బద్దలు కొడుతోంది. ఈ చిత్రానికి గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వానీ, తారా సుతారియా, హుమా ఖురేషి కథనాయికలుగా నటించారు.




# అందరితో నటించా కానీ ఆ ఇద్దరు హీరోలతో చేయలేదు

ఒకప్పుడు హాట్ బ్యూటీగా ఇండస్ట్రీని ఊపేసింది ముమైత్ ఖాన్.. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేసి మెప్పించింది. ఇటీవల కాలంలో ముమైత్ ఖాన్ పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. ఆ మధ్య తెలుగు బిగ్ బాస్ షోలో సందడి చేసింది. రీసెంట్ గా ఓ డ్యాన్స్ షోకు జడ్జ్ గా వ్యవహరించింది. తర్వాత బుల్లితెర నుంచి కూడా మాయం అయ్యింది. తాజాగా ముమైత్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో ముమైత్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఓ స్టార్ హీరో గురించి ముమైత్ చేసిన కామెంట్స్‌ముమైత్ ఖాన్ మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణపై తనకు అపారమైన అభిమానం ఉందని, ఆయన ఎనర్జీ అద్భుతమని ముమైత్ ఖాన్ చెప్పుకొచ్చింది. బాలకృష్ణను చాలామంది అపార్థం చేసుకుంటున్నారని, కానీ ఆయన గొప్ప వ్యక్తి అని ఆమె అన్నారు. బాలకృష్ణ గురించి మాట్లాడుతూ.. ఆయన ఉదయం 5 గంటలకు నిద్రలేచి పూజలు, యోగా చేస్తారని, జ్యోతిష్యాన్ని నమ్ముతారని, క్రమశిక్షణతో ఉంటారని ముమైత్ ఖాన్ తెలిపింది. డిక్టేటర్ చిత్రంలోని టింగో టింగో టింగో పాట సమయంలో బాలకృష్ణతో కలిసి పనిచేశానని ఆమె గుర్తుచేసుకున్నారు. అలాగే పూరి జగన్నాథ్‌తో తన ప్రయాణం సి.కళ్యాణ్ సిఫార్సుతో ప్రారంభమైందని ముమైత్ ఖాన్ వెల్లడించారు.హరికృష్ణ నటించిన స్వామి చిత్రంలోని తన మొదటి పాట కు జ. కళ్యాణ్ తన పనిని మెచ్చుకున్నారని, ఆ తర్వాత పూరి జగన్నాథ్ తన తమ్ముడుతో తీస్తున్న 143 చిత్రానికి తనను సిఫార్సు చేశారని తెలిపింది ముమైత్. పూరి జగన్నాథ్ వర్క్ స్టైల్ ముంబై శైలిలో ఉంటుందని, అది తనకు ఎంతో నచ్చిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పూరి జగన్నాథ్‌తో తాను రోజూ టచ్‌లో లేనప్పటికీ, కలిసినప్పుడు స్నేహం అలాగే కొనసాగుతుందని ముమైత్ ఖాన్ అన్నారు. తన దృష్టిలో నిజమైన స్నేహం అంటే రోజూ మాట్లాడుకోవటం కాదని, ఎప్పుడు కలిసినా మునుపటి అనుబంధం అలాగే ఉండటమేనని ఆమె అన్నారు. టాలీవుడ్‌లోని దాదాపు అందరు హీరోలతో తాను కలిసి పనిచేశానని, మోహన్ బాబు, నాగార్జున వంటి కొందరు సీనియర్ నటులు మినహా మిగిలిన అందరితో తాను పనిచేశానని ముమైత్ ఖాన్ తెలిపారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్‌లతో చేయలేదని ఆమె అన్నారు. అలాగే తాను సినిమా రంగంలోకి డబ్బు అవసరం కోసం రాలేదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని ఆమె అన్నారు. ఇంట్లో ఆర్థిక కష్టాలను చిన్నతనం నుంచే గమనించి, స్కూల్‌కు నడిచి వెళ్లి రూపాయిన్నర ఆదా చేసి, ఆ డబ్బును తన తండ్రికి ఇచ్చేదానినని ముమైత్ ఖాన్ గుర్తుచేసుకున్నారు. తన తల్లిదండ్రులు ఎప్పుడూ పని చేయమని చెప్పనప్పటికీ, తానే కుటుంబానికి అండగా నిలిచానని ఆమె చెప్పుకొచ్చారు.





# ఆ ఇద్దరు హీరోలే నాకు ఆదర్శం



అనగనగా ఒక రాజు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. అనగనగా ఒక రాజు ప్రీ-రిలీజ్ వేడుక వరంగల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో హీరో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. గతంలో జాతి రత్నాలు ప్రీ-రిలీజ్ ఈవెంట్ సమయంలో వరంగల్ ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం, ఎనర్జీని గుర్తుచేసుకున్నారు. ఆ మద్దతుతోనే బుక్ మై షోలో టికెట్లు వేగంగా అమ్ముడయ్యాయని అన్నారు నవీన్ పోలిశెట్టి. అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ గురించి మాట్లాడుతూభీమవరం నుంచి ప్రారంభించి ఆంధ్ర, తెలంగాణలోని అనేక ప్రాంతాలకు వెళ్ళమని చెప్పారు. సినిమా విడుదల తర్వాత అమెరికా టూర్‌కు కూడా వెళ్లనున్నట్లు తెలిపారు. తన సినిమాలకు మార్కెటింగ్ చేసేది ప్రేక్షకులేనని, తన జర్నీలో ప్రతి సినిమాకు వర్డ్ ఆఫ్ మౌత్ చాలా బలంగా పనిచేసిందని నవీన్ అన్నారు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సమయంలో పది షోలు కూడా దొరకని పరిస్థితి నుంచి ప్రేక్షకుల మద్దతుతో సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యిందని అన్నారు నవీన్. ప్రేక్షకులు చూపించిన ప్రేమ, అభిమానం తనకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే స్ఫూర్తి ని ఇచ్చాయని, ఆ తర్వాతే అనగనగా ఒక రాజు కథ రాశారు అని నవీన్ తెలిపారు. ఈ సినిమాలో ఆకట్టుకునే వినోదంతో పాటు, రెండవ భాగంలో ఒక అందమైనఎమోషనల్ డ్రామా కూడా ఉందని నవీన్ అన్నారు. జనవరి 14న టికెట్లు బుక్ చేసుకుని థియేటర్లకు పొలిశెట్టి స్పష్టం చేశారు. లేకపోయినా, నాకు బ్యాక్‌గ్రౌండ్‌లో చాలా మంది కుటుంబాలు (అభిమానులు) ఉన్నారు అని నవీన్ అన్నారు. ఈ కుటుంబాలందరినీ తన చివరి శ్వాస వరకు అలరించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. తన గురువు చిరంజీవి గారి హుక్ స్టెప్ ఈ సంక్రాంతికి థియేటర్లలో ఒక కొత్త ఎనర్జీని నింపిందని నవీన్ అన్నారు. 90లలో గ్యాంగ్ లీడర్ చిరంజీవి గారిని చూసి ఎలా కేరింతలు కొట్టేవారో, అలాంటి ఎనర్జీని ఆయన థియేటర్లలో తిరిగి తీసుకొచ్చారని అన్నారు. అదే శక్తిని కొనసాగిస్తూ, జనవరి 14న అనగనగా ఒక రాజు లాంటి వారే అని తాను మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి హీరో అవ్వాలనుకున్నప్పుడు తన కళ్ళ ముందు కనిపించిన పేర్లు చిరంజీవి, రవితేజ అని అన్నారు..

# 100 కోట్లు దాటేసిన 'మన శంకరవరప్రసాద్




మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సినిమా మన శంకరవరప్రసాద్ గారు. అపజయమెరుగని డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షోతోనే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మొదటి రోజే ఏకంగా రూ. 84 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి మెగాస్టార్ పవరేంటో మరోసారి ప్రూవ్ చేసింది. తాజాగా మన శంకరవరప్రసాద్ గారు సినిమా రూ. 100 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. రెండు రోజులకు కలిపి మెగా మూవీ మొత్తం రూ. 120 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్. మూవీకి పాజిటివ్ టాక్ రావడం, సంక్రాంతి పండగ సెలవులు రావడంతో రాబోయే రోజుల్లో మన శంకరవరప్రసాద్ గారు సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా మన శంకరవరప్రసాద్ గారు మూవీని నిర్మించారు. నయనతార కథనాయికగా నటించగా విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో ఆకట్టుకున్నారు. క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేద్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు. భీమ్స్ అందించిన స్వరాలు ఈ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా హుక్ స్టెప్ సాంగ్ కు థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి.కాగా ఓవర్సీస్ లోనూ మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు భారీ కలెక్షన్లు వస్తున్నాయి. నార్త్ అమెరికాలో ఫస్ట్ డే నే 1.7 మిలియన్ డాలర్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు తెలుస్తోంది. ఇక ప్రీమియర్లలోనే వన్ మిలియన్ డాలర్లు కలెక్ట్ చేసిన చిరు రెండో చిత్రంగా నిలిచింది. ఇక రెండో రోజు కూడా భారీ వసూల్లు వచ్చినట్లు తెలుస్తోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794